# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 13 జనవరి, 2025 | పేజీలు : 6




ఓటమి విజయానికి నాంది కావాలి : మంత్రి

# సేద్యానికి యోగ్యమైన ప్రతి ఎకరానికీ రైతు భరోసా

## జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** ప్రజా ప్రభుత్వంలో ఒక్క సంవత్సరం కాలంలోనే 40 వేల కోట్ల రూపాయాలతో రైతు సంక్షేమం చేపట్టడం జరిగిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రణాళిక బద్ధంగా ప్రజలకు మాట ఇచ్చినందుకు మహాలక్ష్మి పథకం, రైతు రుణమాఫీ, ఆరోగ్య శ్రీ,500 రూపాయలకె గ్యాస్ లాంటి పథకాలు అమలు చేశామని 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి పథకాలు ప్రారంభిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లోని ఉదయ్ ఆదిత్య భవన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు పై ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులు, శాసన సభ్యులతో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో కలిసి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ జనవరి 16 నుండి 20 వ తారీఖు వరకు రెవిన్యూ గ్రామాల వారీగా రికార్డులు పరిశీలించి జనవరి 21 నుండి 24 వ తారీఖు వరకు ప్రతి గ్రామ పంచాయతీ వారీగా గ్రామ సభలు నిర్వహించి భూమి లేని వారిని, భూ సేకరణ చేసిన భూములని, గుట్టలను, లే అవుట్ లని,నాలా కన్ వర్శన్ చేసిన భూములను గుర్తించి వారి పేర్లను రైతు భరోసా పథకం నుండి తొలగించాలని ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలున్న రైతులకి రైతు భరోసా ఇవ్వాలని అధికారులకి సూచించారు.ఏ ఒక్క అనర్హులకి రైతు భరోసా ఇవ్వకుండా అధికారులు శ్రద్ధ తో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లో ఎక్కువ మంది లబ్ధిదారులు ఉంటే అత్యవసరం ఉన్న వారిని గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తదుపరి మిగిలిన వారికి వచ్చే సంవత్సరం మరి కొంత మందికి మంజూరు చేయాలని ఇలా నాలుగు సంవత్సరాలలో అందరికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కి ఎక్కువ ఇండ్లు వచ్చేలా గౌరవ ముఖ్యమంత్రి ద్వారా ప్రయత్నిస్తామన్నారు. సంక్షేమ పథకాలు పెదాలకి అందేలా అధికారులు నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు.సేద్యానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12000 రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. భూమి లేకుండా చాలా మందికి పాస్‌బుక్‌లు మంజూరు చేసారని వాటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి రైతు భరోసా నుండి తొలగించాలని అధికారులకి సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని కూలీలకి సంవత్సరానికి 12000 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని లబ్దిదారులని జాగ్రత్తగా గుర్తించాలని, తలసరి ఆదాయంలో సిక్కిం తర్వాత తెలంగాణనే ముందంజలో ఉంది కానీ రేషన్ కార్డు దరఖాస్తులు చాలా వచ్చాయని వాటిని క్షేత్ర స్థాయి లో పరిశీలిస్తూ అర్హులకి మాత్రమే నూతన కార్డులు జారీ చేయాలని అధికారులకి సూచించారు. రాష్ట్ర రోడ్లు ,భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమం, అభివృద్ధి చేయటమే మొదటి ధ్యేయం అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన తీసుకొచామని అధికారులు విధులని భాద్యత తో నిర్వహించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు కలెక్టర్లు బాగా పనిచేస్తారని వారికి అధికారులు సహకరించి పేదల సంక్షేమం కోసం ఏ ఒక్క అర్హుని వదలకుండా అన్ని పథకాలు అందేలా చూడాలని అలాగే నల్లగొండ జిల్లాని ప్రథమ స్థానం లో ఉండేలా చూడాలని సూచించారు. తదుపరి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అడిగిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై సందేహాలను మంత్రులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు త్వ విప్ బీర్ల ఐలయ్య, శాసన సభ్యులు బాలు నాయక్, నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, వేముల వీరేశం, మందుల సామెల్,జై వీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంతరావు, సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు,ఆర్డివోలు, తహసీల్దార్ లు,వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

### మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మరక సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపి సుఖశాంతులతో జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా ప్రజలకు ఆదివారం ఒక ప్రకటనలో భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ పాలనలో ప్రజలు పాడిపంటలు, ప్రభుత్వ పథకాలతో పండుగలన్ని ఆనందంగా జరుపుకున్నారని గుర్తు చేశారు. ఈ సంక్రాంతి పండుగకైన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కనువిప్పు కలిగి అభివృద్ధికి అడుగు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు: ఎస్‌పి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వివాదాలు, గొడవలకు తావు లేకుండా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయబద్ధమైన ఉత్సవాలను నిర్వహించుకొని కుటుంబ సభ్యులతో పండుగ ను ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. ముగ్గులు వేసే సమయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు అడ్ర స్ అడిగినట్లు మాటల్లో దింపి చైన్ స్నాచింగ్‌కు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. అనుమానిత వ్యక్తులు కనబడితే ప్రజలు 100కు సమాచారం అందించాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు తమ విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలని సూచించారు.

## భోగభాగ్యాలతో సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా ఉండాలి

**ప్రజాపక్షం / యాదాద్రి:** భోగి, మకర సంక్రాంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భోగభాగ్యాలతో సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా, సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలలో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి సందర్భంగా ఆయన జిల్లా ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.





## శ్రీగోదారంగనాధులకు మంగళ స్నానాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ధనుర్మాస వేడుకల్లో భాగంగా రైల్వే కాలనీ శ్రీసాయిదత్త ఆశ్రమం అష్ట లక్ష్మి మందిరంలో ఆదివారం స్వామివారికి మంగళ స్నానాలు నిర్వహించారు. సోమవారం గోదారంగనాధుల కళ్యాణం వేడుకలు జరగనుండగా ముందస్తు వేడుకలు నిర్వహించారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, శ్రీనివాసబాబు, విక్రమ్, పద్మ, సీత, భవాని, కల్యాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## ది రెడిమేడ్ చండూరు అసోసియేషన్ అధ్యక్షుడుగా మల్లికార్జున్



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపల్ పట్టణ రెడిమేడ్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం చండూరు పట్టణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో అసోసియేషన్ అధ్యక్షుడిగా మన్న మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా గంట నాగరాజు, కోశాధికారిగా రాపోలు జగదీశ్వర్ , ఉపాధ్యక్షుడుగా బొల్ల నర్సింహ్మా, సహాయ కార్యదర్శిగా తిరందాసు ఆనందు ఎన్నికైయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ది రెడిమేడ్ చండూరు అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్నాటి శ్రీనివాసులు , పున్న సైదులు , కర్నాటి సతీష్ , చిలుకూరి భాస్కర్ , గంజి వేణు , సంగెపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ఆదివారం జరిగిన గిరిజన విద్యార్థి సంఘం సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నునావత్ అరుణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఐదు ఎకరాల సేవలాల్ మహారాజ్ మందిరాన్ని నిర్మించాలని,జిల్లాలో బంజారా భవన్ నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధరావత్ సాయి తేజ,గోర్ సేన జిల్లా నాయకులు దేవసోత్ మురళి నాయక్, నూనవత్ రాజు నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు ధరావత్ సాయి నాయక్, నునావత్ కిషన్ నాయక్, దేవసోత్ సిద్ధార్థ్ పాల్గొన్నారు.



## బంజారా సంస్కృతిని ప్రతిబింబించేలా డైరీ, క్యాలెండర్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించబడిన డైరీ, క్యాలెండర్ వారి సంస్కృతిని ప్రతిబింబించేలా ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణాలో అత్యధికంగా ఉన్న బంజారాల గోత్రనామాలు, వంశవృక్షాలు వాటిలో చేర్చి ఆయా వర్గాలను చైతన్యపరచడం అభినందనీయమన్నారు. బంజాఆరా ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా ఉద్యోగులు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజ ఉద్యోగులు తండాలు, ఆవాసాల్లో ప్రజలకు విద్యా, వైద్యం పట్ల అవగాహన కలిగి ఉండేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు గిరిజనులకు అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు స్కైలాబ్‌నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్‌నాయక్, ఎంపీడీవో శంకర్‌నాయక్, లాలునాయక్, కోట్యానాయక్, అరుణ, బద్దు, రమేష్, రాగ్యనాయక్, బిక్కు, మాత్రునాయక్, సేవాలాల్, రవి, సీతారాంనాయక్, భీమ్లానాయక్, హమీద్, అస్లాం, బెజ్జం సాయి పాల్గొన్నారు.

## జనగాంలో ఉల్లాసంగా ఆర్ట్ క్రాఫ్ట్ వర్క్‌షాప్



**ప్రజాపక్షం/సంస్థాన్‌నారాయణపురం:** మండలం జనగాం గ్రామంలో విద్యార్థి, విద్యార్థినులకు మానసిక ఎదుగుదలకు, సృజనాత్మక కళల అభివృద్ధికి ఆర్ట్ క్రాఫ్ట్ వర్క్ షాప్ లు ఎంతో ఉపయోగకరంగా వుంటాయని విద్యావంతులు అభిప్రాయపడ్డారు. జనగాం గ్రామంలోని గత మూడు సంవత్సరాలుగా నడుస్తున్న ఉచిత ట్యూషన్ సెంటర్ లలో ఆదివారం విద్యార్థుల కోసం ఆర్ట్ క్రాఫ్ట్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు మట్టితో రకరకాల బొమ్మలు తయారు చేశారు. అలాగే కాగితాలను కత్తిరించి జంతువుల బొమ్మలను తయారు చేశారు. తమకు నచ్చిన బొమ్మలను ఎంతో ఉత్సాహంగా తయారు చేసిన విద్యార్థులు, ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ క్రాఫ్ట్ ట్రైనర్ జైన్,ఉపాధ్యాయులు రాధ, జ్యోతి, స్వప్న నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధీనంలో వినాయక చౌరస్తా



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పట్టణంలో ఆదివారం పోలీసులు హై అలర్ట్ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై యూత్ కాంగ్రెస్ దాడికి నిరసనగా భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తాలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు పిలుపు నిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని ప్రధాన బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. మరి కొంత మందిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ప్రధానంగా భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తాను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలో ఏం జరుగుతుందా అని ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

## శ్రీ పెద్దమ్మ 17వ వార్షికోత్సవం



**ప్రజాపక్షం /మోత్కూర్:** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ పెద్దమ్మ తల్లి 17 వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయంలో గణపతి పూజ అభిషేకం హోమాలు ప్రత్యేక పూజలు పారు నంది లక్ష్మణమూర్తి శర్మ పంతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు మన్న భీమయ్య, ఉపాధ్యక్షులు మొలకల రమేష్, కార్యదర్శి కోమటి మత్యగిరి ముదిరాజ్ యూత్ విభాగం కోమటి జనార్ధన్, మన్నే వెంకన్న, బండారి చిరంజీవి, బుంగపట్ల సత్యనారాయణ, బొల్లెపెల్లి వీరేష్ ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారికి పూజలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు బుంగపట్ల శ్రీహరి, కోమటి లింగయ్య, బుంగపట్ల మత్యగిరి, నారబోయిన ఉపేందర్, పంగ సతీష్ పాల్గొన్నారు.

## వరిపంట వెదజల్లే పద్ధతి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండలంలో ఈయాసంగిలో రైతులు అంతా వరిపంట వెదజల్లే పద్దతినే అవలంబిస్తున్నారు.రెండు మూడు ఏళ్ళుగా నాటుకు ,వెదజల్లే పద్దతిలో తేడా తెలుసుకున్న రైతులు కూలీల కొరతతో నేరుగా వడ్లను వెదజల్లే పద్దతిలో సాగుచేశారు. సుమారు 5100 ఎకరాల్లో వరి సాగుచేసినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. వెదజల్లే పద్దతిలో వరిపంటలో కలుపు నివారణకు రైతులకు అవగాహన ఉండదు కనుక రైతులకు కలుపు నివారణకు గ్రామగ్రామాన అధికారులు అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థినిలు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ మహమూద్‌అలీ అన్నారు. ఆదివారం కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థినిలు బిటెక్ నాలుగు సంవత్సరాలను కష్టపడి చదివినట్లయితే మంచి ఉద్యోగం లభిస్తుందని అన్నారు. చదువుకు మించి ఆస్తి లేదని, విద్యార్థులు పట్టుదలతో చదవాలని అన్నారు. కళాశాలలో ర్యాగింగ్‌కు తావు లేదని అలాంటివి ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షహలాబూతుల్, నలంద గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ వాషిమ్, వాణి తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశ సంపద



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యువత దేశ సంపదని చిల్లాపురం గ్రామ రామాలయ దేవాలయ ఛైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకోని క్రీడాకారులకు ఆదివారం తన సొంత నిధులతో రూపొందించిన స్పోర్ట్స్ దుస్తులను అందచేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం గల క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని, వారిని ప్రభుత్వం, దాతలు ప్రోత్సహిస్తే దేశం గర్వించేలా ప్రతిభను చాటుకుంటారని అన్నారు. కనుమరుగువుతున్న సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాభివృద్ధితోపాటు క్రీడాకారులకు తనవంతుగా సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో మలికంటి అంజయ్య, రేణుబాయి, శ్రీనయ్య, కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, జాజుల నాగయ్య, అనుముల సతీష్, మోదాల చిన్నవెంకన్న, లక్ష్మి నారాయణ, కాశయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ నాయక్‌కు నియామక పత్రం



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** యాదాద్రిభువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం, తుర్కపల్లి మండలం కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులుగా ధనావత్ శంకర్ నాయక్‌ను నియమిస్తూ ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి లు శంకర్ నాయక్ కు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన మదర్ డైరీ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షలు ధనావత్ భాస్కర్ నాయక్, ఎలగల రాజయ్య, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డిలకు శంకర్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఫ్రిజ్ అందజేత



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో అమ్మ ఒడి అనాధ ఆశ్రమానికి భువనగిరి 13వ వార్డు కౌన్సిలర్ జనగాం కవిత నరసింహచారి లు తమ కూతురు జ్ఞాపకార్థం గా ఫ్రిడ్జ అందజేశారు. అనాధాశ్రమంలో ఉన్న వృద్దుల అవసరం కోసం ఫ్రిడ్జ ఉపయోగపడుతుందని అందజేశామని కవితనరసింహచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనాధాశ్రమ నిర్వాహకురాలు దివ్య శ్రీశైలం ధనంజయలు పాల్గొన్నారు.




## మోత్కూర్‌లో బిఆర్‌ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్

**ప్రజాపక్షం /మోత్కూర్:** భువనగిరిలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడికి నిరసిస్తూ భువన గిరి ధర్నా కి వెళ్తున్న, బిఆర్‌ఎస్ నాయకులను ఆది వారం అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తర లించారు. ఈ కార్యక్రమంలో మధర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ అడ్డగూడూర్ మండల అధ్య క్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోంమళ్ళు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పానుగుల్ల విష్ణుమూర్తి అడ్డగూడూ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** భువనగిరిలో బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడికి నిరసనగా శనివారం చేపట్టిన బిఆర్‌ఎస్ నిరసన కార్యక్రమానికి మండల నాయకులు వెళ్లకుండా ముందస్తుగా మండల నాయకులు అరెస్ట్ చేసి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లు నిర్బంధించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర పార్టీల కార్యాలయాలపై భౌతిక దాడులు చేస్తూ నిరంకుశంగా ప్రవర్తిస్తుందన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్య క్షులు బీసు చందర్ గౌడ్, మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె బిక్షపతి, పంజాల వెంకశం, సోలి పురం అరుణ, పర్వతాలు, ఎండి అజీమ్,గర్దాసు లింగయ్య, మజ్జిగ రాంబాబు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు

**ప్రజాపక్షం/అనంతగిరి:** నిరసన తెలిపే హక్కులను కాలరాస్తూ పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నా రని బిఆర్‌ఎస్‌మండల పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పోలీసులు చేసిన ముందస్తు అరెస్టులో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయ మంటే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఆరగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బరోసా ఎప్పుడు వస్తుందని ప్రశ్నించినందుకు శనివారం భువనగిరిలోనే బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేయించిన కాంగ్రెస్ నాయకులను తమ పార్టీ విడిచిపెట్టదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్య క్షులు ఎండి అఫ్జల్, వీరయ్య, బెల్లంకొండ ఏడుకొం డలు, పల్లెపు శ్రీను, మారేపల్లి చార్లెస్, హుస్సేన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## రాత్రింబవళ్లు వెలుగుతున్న వీధి దీపాలు



**ప్రజాపక్షం/అనంతగిరి:** భవిష్యత్ తరాల కోసం విద్యుత్‌ను పొదుపు చేయాలని ప్రభుత్వం చెబుతున్న ప్పటికీ అధికారుల తీరు అందుకు వీరుద్దంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు ఉదాహరణగానే త్రిపురవరం గ్రామ వివరాల్లోకి వెళితే మండలంలోని త్రిపురవరం గ్రామంలో వీధి దీపాలు పగలు, రాత్రి అనే తేడా లేకుండా వెలుగుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపి స్తున్నాయి. గ్రామంలో వీధిలైట్లు గత నాలుగు నెల లుగా వెలుగుతూనే వున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృథా అవుతుందన్న విమర్శలు గ్రామంలో వెలువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను గ్రామ పంచాయతీ కార్యదర్శి, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే వెలుగుతున్నాయని విమర్శి స్తున్నారు. విద్యుత్‌ను ఆదా చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా వీధి లైట్లకు ఆఫ్ ఆన్ స్విచ్ ఏర్పాటు చేయకపోవడంతో ఉదయం, రాత్రి వెలుగు తూనే ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో వీధిలైట్లకు ఆప్ ఆన్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆట కోసం ఊరు చేరారు



**ప్రజాపక్షం/చిట్యాల:** యువకులుగా ఉన్నప్పుడు గ్రామంలో జట్టుగా క్రికెట్ ఆడుకున్న వారు 50 సంవత్సరాలు పై బడినా ఆటను మర్చిపోకుండా ఆట కోసం ప్రతి సంక్రాంతికి కలుసుకుంటారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం కలుసుకున్న ఆ క్రీడాకారులు తనివి తీరా క్రికెట్ ఆడుకున్నారు. 1990 నుండి 1995 మధ్య కాలంలో నల్లగొండ జిల్లా చిట్యాల గ్రామంలో సన్నిటోని క్రికెట్ టీం బలమైన క్రికెట్ జట్టుగా ఉండి అనేక టోర్నమెంట్స్‌లో పాల్గొని అనేక విజయాలను సాధించింది. ఆ జట్టులో ఉన్న సభ్యులంతా యుక్త వయస్సు వచ్చాక, వివాహాలయ్యాక జీవితంలో స్థిరపడిపోయారు. ఉద్యోగాలు, వ్యాపారులు, వివిధ వ్యాపకాల దృష్ట్యా వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డారు. కొంత మంది చిట్యాలలోనే స్థిరంగా ఉన్నారు. వారు ఎక్కడ ఉన్నా ప్రతి సంక్రాంతి పండుగకు సభ్యులంతా కలుసుకుని క్రికెట్ ఆడటం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఆనవాయితీని గత 30 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగక మానదు.

## యాదవులు ఐక్యంగా ఉండాలి



**ప్రజాపక్షం/చివ్వెంల:** యాదవులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించు కోవాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీ లింగమంతుల స్వామి దేవాలయ ప్రాంగణంలో సంఘం జిల్లా అధ్యక్షులు జటంగి వీర స్వామి ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు శ్రీ లింగ మంతులస్వామి వారి చైతన్యంతో తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సుంకరబోయిన రాజు యాదవ్, కంబాల పల్లి శ్రీనివాస్ యాదవ్, ముద్ద భిక్షపతి యాదవ్, మల్లేష్ యాదవ్, సైదులు, మన్నె యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, లింగమల్లు యాదవ్, శ్రీనివాస్, నర్సయ్య యాదవ్, గంగరాజు, నాగయ్య పాల్గొన్నారు.

## ప్రాచీన సంస్కృతులను కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** ప్రాచీన కాలం నుండి వస్తున్న సంస్కృతులను కాపాడుకోవల్సిన అవసరం నేటి తరంవారిపై ఉందని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలి మినేడు గ్రామంలో సంక్రాంతి పండు గను పురస్కరించుకుని డివైఎఫ్ఐ, ఎస్ఎ ఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో నిర్వ హించిన ముగ్గుల పోటీలను క్రీడా జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే మహిళలకు ముందుగా గుర్తుకు వచ్చేది రంగు రంగుల ముగ్గులని, ఆ అంశంలో మహిళల కోసం పోటీలను నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట్ట సరోజ ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నాయకులు బొంతల చంద్రారెడ్డి, కూరాకుల బాలరాజు, అరూరి శ్రీను, నెలకంటి నర్సింహ్మా, పంది నరేష్, నాతి నరేష్, నాతి కిరణ్, దేశబోయిన నర్సింహ్మా, అరూరి పవన్, గోలి సాయికి రణ్, దేశబోయిన స్వరూప తదితరులు పాల్గొన్నారు.

**నేడు చిట్యాలలో ముగ్గుల పోటీలు:** చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో రెండు ప్రాంతా లలో నేడు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట సరోజ ఒక ప్రక టనలో తెలిపారు. భోగి పండుగ రోజున11వ వార్డు లోని బొడ్రాయి బజార్, సంతోష్ నగర్‌లోని సిపిఎం పార్టీ కార్యాలయ ఆవ రణలో ఈ పోటీలు నిర్వహిం చడం జరుగుతుం దని, పట్టణంలోని ఔత్సాహిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.




## నిబంధనలు పాటించని బస్సులపై జరిమానా

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం అంత రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ప్రైవేట్ బస్సులను తనిఖీలు చేసి, నిబంధనలు పాటించని బస్సులపై పన్నులు, కాంపౌండింగ్ ఫీజులు కలిసి 1,84,130 రూపాయలు జరిమాన విధించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత పాటించాల్సిన నియమ నిబంధనలపై వాహన యాజమానులకు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ శ్రీనివాస్, ఏఎవిఐలు సాయిప్రసాద్, కానిస్టేబుల్ చిన్నిబాబు, అశోక్, దేవేందర్, చెక్‌పోస్టు సిబ్బంది నాగరాజు, సైబుద్దీన్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/చింతలపాలెం:** ఆటల పోటీల వల్ల శరీరక దృడ త్వంతో పాటు, మంచి ప్రతిభావంతులుగా ఎదుగుతారని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సర్కిల్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయ కులు ఉస్తేల నారాయణరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు కందుల సుందరమల్లేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మోర్తాల సీతారెడ్డి, గుడిసె గోవిందరెడ్డి, సిపిఐ నాయకులు వీరబాబు, భాషా, జియాలుద్దీన్, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



**ప్రజాపక్షం/చివ్వెంల:** క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తా యని లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని మున్యనాయక్‌తం డాలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు. లంబాడి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ సంఘం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజార సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి జాటోతు సురేష్ నాయక్, భఘవాన్ నాయక్, లకుపతి నాయక్, కోట నాయక్, రాజా నాయక్, నాగు నాయక్, భిక్షం నాయక్ పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ పిలుపు మేరకు భువనగిరి లో నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళుతున్న బిఆర్‌ఎస్ నాయకులను ఆదివారం తెల్లవారు జామున అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండల బిఆర్‌ఎస్ నాయకులు మందడి రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రంజిత్‌రెడ్డి, కారుపోతుల సాయి, వంగూరు అనిల్, జటంగి రాజు, దయాకర్, నాగరాజు ఉన్నారు.



## బిజెపి మండల శాఖ అధ్యక్షుడిగా వెంకన్న



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండల శాఖ అధ్యక్షుడిగా మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన పీక వెంకన్నను పార్టీ నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నల్లగొండ జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి కట్టా సుధాకర్‌రెడ్డి విడుదల చేసిన నియామక పత్రాన్ని వెంకన్న ఆదివారం స్థానిక పత్రికా విలేకరులకు విడుదల చేశారు. వెంకన్న మండల శాఖ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. అనేక సంవత్సరాలుగా బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. తనకు పార్టీ అప్పగించిన బాధ్యతలతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు పాటు పడతానని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, పార్టీ ఎన్నికల అధికారి కట్టా సుధాకర్‌రెడ్డికి ఆయన కృతజతలు తెలియజేశారు.

## బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/ మోటకొండూరు:** మోటకొండూరు మండలంలోని చాడ లో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన గంధమల్ల లక్ష్మి కుటుంబ సభ్యులను మాతృ సేవా సమితి సభ్యులు పరామర్శించి , ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ 50 కిలోల బియ్యం అందజే శారు.ఈ కార్యక్రమంలో మాతృ సేవ సమితి సభ్యులు గుర్రాల రమేష్ ,ఏలూరు అశోక్, యాట రామచందర్ ,వెంకష్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి , సొప్పరి సైదులు ,రావులపల్లి సతీష్ , కొత్తోజు రవి , మహమూద్, యూనిస్ ,పట్నం సాయిలు, దాసు, రాజు, అనిల్ , దేవేందర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు .

## నిత్యావసర సరుకుల అందజేత

**ప్రజాపక్షం/ మునుగోడు:** మునుగోడు పట్టణ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముచ్చపోతుల శ్రీనివాస్ ఆదివారం కార్మికులకు అనునిత్యం గ్రామ ప్రజల పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సంక్రాంతి పండగ సందర్భంగా నిత్యవసర సరుకులను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షులు ఎడవెల్లి సురేష్ కుమార్, బీజేపీ జిల్లా నాయకులు నిరూడు రాజారాం, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, పట్టణ శాఖ కార్యదర్శి యసరాని శ్రీను పాల్గొన్నారు.




## వృద్ధాప్యంలో చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి కర్తవ్యం



**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి:** వృద్ధాప్యంలో భరోసానిస్తూ చేయూతనివ్వడం పిల్లలుగా తల్లిదండ్రులకు ఇచ్చే గౌరవం అని డాక్టర్ కొత్త శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. మండలంలోని భీమనపల్లి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీమనపల్లి గ్రామ ప్రాథమికొన్నత పాఠశాలలో ఆదివారం ఆయన వైద్య బృందం నేతృత్వంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించి గ్రామంలోని వృద్ధులందరికీ చలికాలంలో రక్షణకు గాను స్వెటర్లను పంపిణీ చేసి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంపు కార్యక్రమంలో గ్రామంలోని వృద్ధులతో పాటు వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగులు వైద్యులతో తమ ఇబ్బం దులను చెప్పుకొని సలహాలు తీసుకున్నారు.దాదాపు ఈ క్యాంపులో పాల్గొన్న 300 మందికి పైగా వృద్ధులకు స్వెటర్లను, సపోర్టివ్ స్టిక్స్, వాకింగ్ స్టాండ్స్ పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అన్నెడ్డి జగన్ రెడ్డి, కొత్త పర్వత్ రెడ్డి కొత్త శంభారెడ్డి, ఎడమ విజయభాస్కర్ రెడ్డి, చిలు వేరు శేఖర్, సుధాకర్ రెడ్డి,రాజు వివిధ పార్టీ ముఖ్య నాయకులు గ్రామస్తులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం : ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**ప్రజాపక్షం/నందికొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ వారు చేసిన దాడికి నిరసనగా కార్యాలయం పరిశీలించేందుకు వెళ్తున్న క్రమంలో బిఆర్ఎస్ నాయకుల అరెస్టు చేయటంపై ఎమ్మెల్సీ ఎం సి కోటి రెడ్డి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.విలేఖర్ల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని,హైడ్రా పేరుతో మూసి పరిరక్షణ అనే కారణం చూపిస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు శిబిరాల మీద దాడులు చేస్తు న్నారని అందుకు పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తు న్నారని అన్నారు.ముఖ్యమంత్రి సొంత నియోజక వర్గం కొడంగల్ నియోజకవర్గం లగచర్ల లో ఫార్మా కంపెనీకి,భూసేకరణ విషయంలో అమాయక గిరిజ నులపై అక్రమ కేసులు పెట్టి, వేధింపులకు గురి చేస్తున్న సందర్భంలో వారికి అండగా నిలిచిన మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డిని 30 రోజులు జైల్లో నిర్బంధించారని ఆదివారం మాజీ శాసనస భ్యుల ఆధ్వర్యంలో భువనగిరిలో తలపెట్టిన కార్యక్ర మానికి వెళ్తున్న తమను అక్రమ అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నంది కొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ హిరేకార్ రమేష్ జీ,చంద్రమౌళి ,జిల్లా ముస్లిం మైనార్టీ నాయ కులు అబ్దుల్ హలీం,సల్లోజు శేఖార చారి,షేక్ షరీఫ్,ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ మక్సూద్,నకిరేకంటి సైదులు,షేక్ జిలానీ,అర్జున్, ,హాజీ, హాజర్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అభినందన సభ



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుడు ఎండి. నయిం అహ్మద్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆది వారం అభినందన సభను ఏర్పాటు చేయడం జరి గింది. ఈరసారపు యాదగిరి గౌడ్ అధ్యక్షతన నిర్వ హించిగా గత 17 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పి వారి యొక్క బంగారు భవిష్య త్తుకు బాటలు వేసిన నయిం అహ్మద్‌ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి మెమోంటోని అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యా యులు సంజీవరెడ్డి, గోపాల్‌రెడ్డి, జానకి రాములు, రాజబోస్, పరమేష్, బిక్షం, పూర్వ విద్యార్థులు సిద్దిక్, సాంబయ్య, ఐలయ్య, బిక్షం, దశరథ తదిత రులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత



**ప్రజాపక్షం/ మునుగోడు:** మునుగోడు మండల కేంద్రానికి చెందిన స్వస్తిక్ మొబైల్స్ మరియు ఎలక్ట్రానిక్స్ యజ మాని రేవెల్లి వినయ్ కుమార్ ఆదివారం వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సామా జిక సేవలో భాగంగా మును గోడు గ్రంధాలయానికి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే 18 వేల రూపాయల విలువ చేసే వివిధ రకాల స్టడీ మెటీరియల్ను మునుగోడు గ్రంధాలయ ఇంచార్జ్ యుగంధర్ కు అందజేశారు ఈ సందర్భంగా స్వస్తిక్ మొబైల్ యజ మాని వినయ్ మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్త కాలను చదవడం వల్ల ఎన్నో ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన ఆశించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పందుల అశోక్, మధు, వంశి,జావేద్, స్వామి, మాధురి,, నరసింహ, శివ,భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల 2003/04 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళ నను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత 20 ఏళ్ళ తరువాత పూర్వ విద్యార్థులు మొదటి సారిగా కలుసుకోవడంతో తమ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోని ఆనందంగా గడిపారు. ఒకరి బాగోగులు మరోకలు తెలుసుకోని ఆప్యాయంగా పలకరించుకు న్నారు. తాము ఒకే చోట కలుసుకోవడంతో తమకు సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివ, తిరుమలేష్, సతీష్, శ్రవణ్, సింధు, సాహితి, శరత్, ప్రణీత్, సంధ్య పాల్గొన్నారు.

## 19న జనయేత్రి ఫౌండేషన్ చతుర్థ వార్షిక ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదలను ఆదుకునేందుకు స్థాపించ బడిన జనయేత్రి ఫౌండేషన్ 19వ చతుర్ధ వార్షిక ఆత్మీయ సమ్మేళ నాన్ని విజయవంతం చేయాలని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కైరలీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ సేవలు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద ప్రజలకు అందు తున్నాయని అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు, విద్యార్థు లకు సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో తాజ్‌బాబా, జాజాల కృష్ణారెడ్డి, గాదె నరసింహా, కోట సైదులు, అహ్మద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో నేతాజీ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దలు గాదె అనిమిరెడ్డి, ఎల్ఐసీ ఆఫీసర్ బద్రనాయక్‌లు హాజరై విజేతలకు బహుమతులు అందచేసి మాట్లాడారు. యువత చదువులోనే కాకుండా క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రంలో క్లబ్ సభ్యులు పగిళ్ల సైదులు, రంగారెడ్డి, దారం నాగరాజు, బొడ్డు బంగారు, లింగారెడ్డి, విజయ్, వెంకన్న, పీడీ సావిత్రి పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల నేతన్నలకు 168 కోట్ల రూపాయలు చేయూతగా విడుద ల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం పట్టణం లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం దగ్గర సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల చిత్రపటాలకు పద్మశాలి సంగం జిల్లా అధ్యక్షులు పుట్టబోతుల సత్యనారాయణ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యారన్ సబ్సిడీపై సంవత్సరానికి నేతన్నకు చేయూత పథకం కింద 24 వేల రూపా యలు మంజూరు పట్ల , త్రిఫ్ట్ పథకం గతంలో 36 నెలల గడు వుతో ఉండగా ఇప్పుడు దాన్ని 24 నెలలకు కుదించినందుకు, చేనేత బీమా యధావిధిగా కొనసాగుతుందని తెలపటం వల న పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేనేత కార్మిక సంఘ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు







**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్లనరసింగరావు, చందుపట్ల వెంకటేశ్వర రావు,ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, పదరాజు ఉమా శంకర్రావు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాధ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమార స్వామి,జిల్లా కిసానమోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్,ఆత్మకూరు టౌన్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,బూత్ అధ్యక్షులు యస వెంకట్ రెడ్డి, యాస శ్రీనివాసరెడ్డి,స్వామి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు,తన బోధనలతో జాతిని జాగృతం చేసిన స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో యువజన మండలి ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ బహుమతుల దాత పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలి ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరు:** ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఆదివారం చండూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో బిజెపి ఆధర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, తడకమళ్ల శ్రీధర్ , జెట్టి యాదయ్య, నల్పరాజు యాదయ్య, సోమ శంకర్ , సామ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్‌నారాయణపురం:** స్వామి వివేకానందుడి ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిర్వహిస్తానని రాపర్తి సురేష్ వెంకటేష్ కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీ దోనూరు వీరా రెడ్డి , పెల్లి మాజీ సర్పంచ్, బచ్చనగోని దేవేందర్ యాదవ్, సర్వేల్ మాజీ సర్పంచ్, భాస్కర్ నరసింహా గౌడ్ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** స్వామి వివేకానంద జీవితం నేటి తరం యువతకు ఆదర్శనీయమని జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బెల్లకొండ రామూర్తి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్వి ఆసుపత్రిలో వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన స్ఫూర్తితో యువత ఉన్నతంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చిత్తలూరు యాదగిరి గౌడ్, వెంకటేశ్వర్లు, కిరణ్, వెంకటయ్య, అనిల్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఏఆర్ ఎస్ఐ ఉపేందర్ అన్నారు నర్సింహులగూడెం గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద 162 జయంతిని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏడవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ మేనిపెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు పెద్ది నాగరాజు, ప్రధాన సలహదారు తొండల శ్రీకాంత్, గ్రామ యువకులు కృష్ణ, ముస్కు ఫణిందర్, అనిల్, ఉయ్యాల ఉమేష్, అభిలాష్, దొడ్డ మహేష్, పెద్ది సంపత్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** యువతకు ఆదర్శం స్వామి వివేకానందుడు అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు. స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో భాజపా నాయకులు స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. యువత స్వామి వివేకానందున్ని స్ఫూర్తిగా తీసుకొని హైందవ ధర్మం కోసం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మాజీ మండల ప్రధాన కార్యదర్శి జంగిటి మల్లేష్‌యాదవ్, సినియర్ నాయకులు గంట శ్రీను, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నెల్లికంటి గోపి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్, అంజినాయక్, తారయ్య, విజయ్‌కుమార్, వశ్య నాయక్, రమేష్, మల్లేష్, శివలాల్, సంతోష్, ఉదయ్, చందు, అజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ** : మర్రిగూడ మండలం కొట్టాల గ్రామంలో కొట్టాల వివేకానంద సంఘం ఆధ్వర్యంలో 163 జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కల్లెట్ల అరుణ్ సాగర్ అధ్యక్షత వహించగా విశిష్ట అతిథులుగా అప్పుడు గ్రామ మాజీ సర్పంచ్ గంట కవిత యాదయ్య ,మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్ ముఖ్య అతిథులుగా డాక్టర్ కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం వివేకనంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కల్లెట్ల యాదయ్య, జనగాం శేఖర్ గంట ముత్యాలు, కొలుగూరి అంజయ్య,, గంట మల్లయ్య, గంట రాములు, కొలుగూరి విష్ణు, నేర్లకంటి శంకరయ్య, గంట నరేష్,కొలుగూరి మురళి అభిలాష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాల:** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుదిశల చాటిన స్వామి వివేకానంద 162వ జయంతి కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో బిజెపి నాయకులు ఘణంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు ఘటించారు. పట్టణ శాఖ అధ్యక్షులు గుండాల నరేష్, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, నాయకులు చికిలంమెట్ల అశోక్, జయారపు రామకృష్ణ, బానుక ఉదయ్, సుఖేందర్‌రెడ్డి, పురం ప్రశాంత్, దామరోజు నాగరాజు, పాలకూరి వెంకన్న తదితరులు న్నారు.



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ హైదరాబాదు రోడ్డులో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసిసంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కీర్తి శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ ,బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుంకరబోయిన శివకుమార్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి దాత అని భారత దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు,సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేందర్రంలో స్వామి వివేకానంద జయంతిని అదేవిధంగా జాతీయ యువజన దినోత్సవన్ని యువకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ వెంకట్ రెడ్డిని గ్రామస్తులు యువకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సీనియర్ నాయకులు అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా రెడ్ క్రాస్ భవన్ నందు ఘనంగా స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవన్ లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏ సిహెచ్ పుల్లారావు పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాములు గంజి రాజేందర్ సిరిగిరి సురేష్ రెడ్డి ఎన్నమల్ల అంజయ్య సద్దాం హుస్సేన్ శివ సాయి లక్ష్మారెడ్డి రాము రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.








# ముగ్గులు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక





**ప్రజాపక్షం/చండూరుః** విద్యార్థులకు క్రీడలు ఆత్మస్థైర్యాన్ని నింపుతాయని ,క్రీడల వల్ల విద్యార్థులలో స్నేహ భావం పెరుగుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం చండూరులోని గాంధీజీ హైస్కూల్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, పగిళ్ల మధు, పరమేష్ , కట్ట వెంకన్న , సాయి తేజ, పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి , పులిపాటి రాధిక, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపల్ పట్టణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తైక్వాండో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చండూరు వాకర్స్ కమిటీ అధ్యక్షుడు ఆర్ఎంపిల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నాగిళ్ల నర్సింహ్మా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల రమేష్ , ఈసి మెంబర్ బోనగిరి దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతీక అని ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఊర రాంమూర్తి, రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజాలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 33వ వార్డులో మాజీ కౌన్సిలర్ ఊర గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి వి కళ్యాణి, ద్వితీయ బహుమతి డి ఉమా, తృతీయ బహుమతి పి రమ్యాలు గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నామ అరుణ ప్రవీణ్, వెలుగు వెంకన్న, ఎండి షఫిఉల్లా, నాయకులు గూడిపూడి వెంకటేశ్వర్లు, వీరమల్లు యాదవ్, నిమ్మల వెంకన్న, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, డాక్టర్ దుర్గా బాయి, శృతి, నేహా, శ్రీదేవి, ఉషా పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట:** ముగ్గులు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని 33 వవార్డు యువజన నాయకులు మీలా వంశీస్వాతి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 33వ వార్డు గణేష్ చౌరస్తా వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి సాగర్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజా, ఇండ్ల ధనమూర్తి, వెంకటేశ్వరరావు, రవి, నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

చివ్వెంలలో: మండలంలోని వల్లభాపురం గ్రామ సమీపంలోని గండూరి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలను గండూరి బ్రదర్స్ అధినేత శంకర్ కుటుంబ సభ్యుల సమక్షంలో ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్, తోట శ్యాంప్రసాద్, గండూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







# బిఆర్ఎస్ నాయకుల అరెస్టులు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు భువనగిరి బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంపై చేసిన దాడికి నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భువనగిరి వినాయక చౌరస్తా వద్ద మహా ధర్నా చేపడతామని బిఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని యాదగిరిగుట్టలో, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ ను హైదరాబాద్ లో హౌస్ స్టేషన్ చేశారు. భువనగిరి పట్టణానికి వచ్చే దారులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. భువనగిరి పట్టణంలో భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. ఇదే క్రమంలో భువనగిరి జూనియర్ కళాశాల ఎదురుగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిలతో మరి కొంతమంది పార్టీ కార్యకర్తలు వినాయక చౌరస్తా వైపు వెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని అరెస్టు చేస్తుండగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకశ్వర్ రెడ్డిలు నేరుగా వినాయక చౌరస్తా వద్దకు చేరుకోగా అక్కడే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం నెలకొంది. వినాయక చౌరస్తా వద్ద భారీగా మోహరించిన పోలీసులు అక్కడికి వచ్చే బీఆర్ఎస్ కార్యకర్తలను ఎప్పటికప్పుడు అరెస్టు చేసి జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. డీసీపీ రాజేష్ చంద్ర పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున సిబ్బందిని మోహరించారు.





# గిరిజనులంతా సంఘటితం కావాలి

**ప్రజాపక్షం/నందికొండ:** ఈనెల 19న విజయవాడ వేదికగా గిరిజన, ఆదివాసి సమ్మేళనమహాసభను నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం నాగార్జునసాగర్లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో గోడపత్రికలు, కరపత్రాలు విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగున నివసిస్తున్న గిరిజనులంతా ఏకమై ఐక్యమత్యంతో ఉండి సంఘటితం కావాలని మన హక్కులను కాపాడుకునేందుకు మనమే ఉద్యమించాలన్నారు. గిరిజన ప్రజా, విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో 19 న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ఆయన గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిపిఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ సర్దార్ నాయక్, రాష్ట్ర నాయకు లు జటావత్ వెంకటేష్ నాయక్, దిరావత్ రమేష్ నాయక్, జటావత్ భూరో నాయక్, గోలియా నాయక్, జటావత్ భరత్ నాయక్ పాల్గొన్నారు.

